## కూలీల సంఖ్యను పెంచాలి



**పిడి మధు సుధన్ రాజు**

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె ఉపాధి హామీ పథకం అమలు లో కూలీల సంఖ్య ను పెంచి పనులు కల్పించాలని పిడి జి.మధు సుదన్ రాజు అన్నారు సోమవారం మండల శ్రీ శక్తి భవన్ లో ఉపాధి హామీ సిబ్బంది పంచాయితీ కార్యదర్శిల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ మూడు నెలల వరకు ప్రతి కూలికి పనులు కల్పించాలని ఖాతాలో ఏమైనా తేడాలు ఉండి డబ్బులు జమ కాని సందర్భంలో ఉన్నత అధికారులకు సమాచారం అందించి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి ఒక్క కూలికి సుమారు రోజు వారీగా మూడు వందలు రూపాయలు వచ్చే విధంగా వేతనం ఇవ్వాలని కోరారు కూలీల సంఖ్య పెంచని గ్రామాలలో ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలని విధుల పట్ల నిర్లక్ష్యం చేసే వారిని ఉపేక్షించేది లేదని అసహనం వ్యక్తం చేశారు గోప తండా బొడ బండ్ల గూడెం రావి ఫహడ్ గ్రామాల లో కూలీలను పెంచి పనులు కల్పించాలని తెలిపారు. గ్రామాలలో త్రాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ సిఇఓ శిరీష, మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్ , తహశీల్దార్ కే సంఘ మిత్ర యం పి డి ఓ హరిసింగ్ , ఏపిఓ నాగేష్ , ఏపియం వెంకయ్య, అర్ డబ్లు యస్ ఏ ఇ జనార్ధన్ రెడ్డి , మిషన్ భగీరథ ఏ ఇ మణికంఠ, అయా గ్రామాల కార్యదర్శులు కవిత, కల్పన, రేణుక , సురేష్, సొందు సౌమ్య, భులక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మయ్య, శ్రీను, మల్లయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో మతోన్మాద పార్టీ అయిన బిజెపిని ఓడించి, తగిన గుణపాఠం చెప్పాలని వివిధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిసి భవన్ లో కుల వివక్షణ పోరాట సమితి (కేవిపిఎస్), టిఏజిఎస్, వృత్తిదారుల సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, మనువాదాన్ని మట్టు బెడదాం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దళితులపై మహిళలపై రోజు రోజుకు దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రమైన గుజరాత్లో ప్రదీప్ రాథోడ్ అనే దళిత యువకుడు గుర్రం ఎక్కడాన్ని,కింద పడేసి, కొట్టి చంపారని,అదేవిధంగా మణిపూర్లో ఇద్దరు ఆదివాసి గిరిజన మహిళలను బట్టలూడదీసి, నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారని గుర్తు చేశారు.

ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు.3వేల సంవ త్సరాల కిందటి మనుస్మృతి ని ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టాలని చూస్తుందన్నారు. 400 సీట్లు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బిజెపి అగ్ర నాయకులు బహిరంగ చెప్పడం పూర్తిగా రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి పెద్ద ఎత్తున చేస్తున్న కుట్రలకు నిదర్శనమని తెలిపారు. రాబోయే ఈ కార్యక్రమంలో



సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ ఆర్ రాజేశం, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకె రవి, దళిత ఉద్యమ నాయ కులు దేవి పోచం, కనకరాజు, సమత సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం సిద్ధార్థ, రామ్మూర్తి, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, బహుజన నాయకులు దుర్గం స్వామి, వృత్తిదారుల సమన్వయ కమిటీ నాయకులు బొడెంకి చందు, రాములు, కెవిపిఎస్ జిల్లా నాయకులు మంజూరు గోపి, మాల మహానాడు రాష్ట్ర నాయకులు పుట్ట మధుకర్, దేవనపల్లి మధుకర్, కారం కిష్టం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్పెషల్ పోలీసు కవాతు

**సిఐ శ్రీనివాస్, ఎస్సై ఏడుకొండలు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల పరిధిలోని సిఐ శ్రీనివాస్, ఎస్సై ఏడుకొండలు, ఆధ్వర్యంలో తుంగతుర్తి, వెంపటి, కొత్తగూడెం, గ్రామాలలో పలు వీధులలో కేంద్ర ప్రభుత్వ రిజర్వు పోలీస్ కవాతును ఏర్పాటు చేశామన్నారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు, వీధులలో గుంపులు గుంపులు తిరిగినట్లయితే 144 సెక్షన్ ప్రకారంగా అరెస్టు చేస్తామన్నారు,ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు దాటిన మహిళలు పురుషులు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు డబ్బుకు మత్తు పానీయాలకు ఓటును అమ్ముకోవద్దన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పోలీస్ సిబ్బంది ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం దాడులు భారీగా నల్లబెల్లం పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల పరిధిలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ నల్గొండలోని కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీ సంతోష్ మరియు ఏఈఎస్ కిషన్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వాసనీయ సమాచారం మేరకు మద్దిరాల మండలం లో తనికీలు నిర్వహించగా బొలెరో మరియు ఆటోలో తరలిస్తున్నటువంటి 63 బస్తాల నల్ల బెల్లం (3150 కిలోల నల్ల బెల్లం ) మరియు పది లీటర్ల నటుసారాయిని స్వాధీనం చేసుకున్నారు, ఇట్టి నల్ల బెల్లం తరలిస్తున్నటువంటి షేక్ సైదా అనే వ్యక్తి పారిపోవడం జరిగింది, అతనిపై కేసు నమోదు చేస్తున్నట్టు తెలిపి ఆటో మరియు బోలేరో వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. నల్లబెల్లం విక్రయాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే ఎక్సైజ్ కార్యాలయానికి తెలుపగలరని తెలిపారు ఇట్టి దాడుల్లో సిఐ రాకేష్,సార్ మరియు ఎస్ఐ మల్లేష్ , గోపాల్ రావు కానిస్టేబుల్స్ శ్రీను, ఆయుబ్ , అఫ్సర్, శేఖర్ రెడ్డి, బ్రహ్మం, రమేష్ ,నాగరాజు లు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

నూతనకల్ మండల కేంద్రంలోని రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ ముస్లింలకు అలై బలైతొ శుభాకాంక్షలు తెలిపారు, ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింప జేశారు. ఆ నంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుందని మందుల సామేలు అన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తి చేయాలి

**త్రాగు నీరు ఇబ్బందులు లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలి**

**జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ సంబంధిత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, జిల్లాలో త్రాగు నీరు సరఫరా గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించబడిన (440) ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో పాఠశాలల్లో వసతుల కల్పన కోసం త్రాగు నీరు, విద్యుత్, మైనర్ రిపెర్స్, బాలికల టాయిలెట్స్, తదితర సుందరీకరణ పనులు నిర్దేశించిన సమయం లోపు పూర్తి చేయాలని ఇప్పటికే రూపొందించిన ప్రతిపాదనల ప్రకారం సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి పనులు పూర్తి కావాలని ఆదేశించారు. జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీ పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం అధికారులు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు పకడ్బందీ వ్యూహం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో జిల్లాలోని ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు, అవసరమైన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్, అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ఎండ వేడిమికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా విధులు నిర్వహించే కూలీలు, ఇటుక బట్టీల కూలీలు, వ్యవసాయ పనులు చేసే వారు, తదితర వర్గాల ప్రజలకు ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అందుకోసం ప్రత్యేకంగా జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని దాని ద్వారా ప్రతిరోజు నివేదికలు సిద్ధం చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఎండాకాలంలో పశువుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పశువుల ఆహారం, త్రాగునీరు తదితర ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఎంహెచ్వో కళావతి భాయి, డిపిఓ హరిప్రసాద్, జెడ్పిసిఓ రమాదేవి, వెటర్నరీ డాక్టర్, డి ఏ ఓ అభిమన్యుడు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రెడ్యా



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక చిన్న గూడూరు మండలంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగర బోయిన యాదగిరి తండ్రి వెంకట్నర్సు మృతి చెందగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రె డ్యా నాయక్ వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన బీసు జయసుధ కుటుంబాన్ని పరామర్శించారు.వారి వెంట నాయకులు దారాసింగ్, మన్నే చెన్నయ్య,పిల్లి శ్రీరాములు,మాజీ సర్పంచ్ కొమ్ము మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన బారాస శ్రేణులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఇతర పార్టీలలో ఇమడలేక సొంత గూటికి చేరిన బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ రామ్ సింగ్, ఇస్లావత్ సురేందర్, ప్రేమ్ దాస్, హరిచంద్, తార్య, హీరా,కిషోర్, నాగయ్య, బర్మాత్ రవి, శ్రీనివాస్, సంతోష్ వారితో సుమారు 50 మంది గ్రామస్థులు .వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన బారాస పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ డీసీసీబీ చైర్మన్,బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జి పోచారం భాస్కర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## కల్లేరు మండల బారాస సన్నాక సమావేశంలో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సన్నాహంలో భాగంగా కల్హేర్ మండలం మాసంపల్లి లోని కటాద్రి ఫంక్షన్ హాల్ లో ఈరోజు జరిగిన నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజక వర్గం లోని శంకరంపేట, కల్హేర్ మండలాల స్థాయి బారాస పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజక వర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , జహీరాబాద్ పార్లమెంట్ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ , నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు యం .భూపాల్ రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్‌లో కంట్రోల్ రూమ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి మున్సిపల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలో నీటి ఎద్దడి మంచినీటి పైప్ లైన్ లీకేజీలు నీటి సరఫరాకు సంబంధించిన ఏ సమస్యనైనా మున్సిపల్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్..7989515252..ఫోన్ నెంబర్ కు సమస్యలు తెలియజేయాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటన పేర్కొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఫారెస్ట్ బీట్ అధికారిని స్వాతి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఒక ప్రముఖ షాపింగ్ మాల్ ఎదుట బంగారం నిజం సాగర్ ఫారెస్ట్ బీట్ అధికారిని స్వాతికి దొరకడంతో షాపింగ్ వారికి అందజేసి బాధితులు ఎవరిదైనా తమదని వస్తే ఇవ్వాలని తెలిపినప్పటికీ షాపింగ్ నిర్వాహకులు నిర్లక్ష్యం కనబడటంతో సోమవారం పట్టణ సీఐ కృష్ణకు రెండు గ్రాముల బంగారాన్ని అందజేశారు. నిజాయితీని చాటిన ఫారెస్ట్ బీట్ అధికారిని స్వాతిని సిఐ కృష్ణ అభినందనలు తెలిపారు.



TIMES OF VARTHA (09-04-24)_times of varha main (13-2).qxd 4/9/2024 6:20 AM Page 3





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
09-04-2024



# కేయూలో పెంచిన ఫీజుల ఉపసంహరణకు చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రికి విద్యార్థి సంఘాల వినతి**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



గత సంవత్సరం గత ప్రభుత్వం హయాంలో కేయూలో పెంచిన అన్ని రకాల కోర్సుల ఫీజులను తక్షణమే ఉపసంహరించుకునేలా చొరవ చూపి, చర్యలు తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రికి వినతిపత్రం సమర్పించారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, బిఎస్ఎఫ్ కేయూ ఇన్చార్జి బొట్ల మనోహర్, యూనివర్సిటీ నాయకులు గణేష్ లు మాట్లాడుతూ గత సంవత్సరం వివిధ కోర్సులలో పెంచిన ఫీజులకు పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో దళిత, గిరిజన, బడుగు, బలహీన, ముస్లిం, మైనారిటీ వర్గాల విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు పడుతూ ఫీజులు చెల్లించాల్సి వస్తుందన్నారు.

కోర్సు పూర్తయిన తర్వాత ఫీజు చెల్లించే స్తోమత లేని వారు తమ టి.సి.తో పాటు ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లను యూనివర్సిటీ లోనే వదిలేయాల్సిన పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ఫీజుల వలన పేద విద్యార్థులు విశ్వవిద్యాల యాల విద్యకు దూరం కావాల్సిన ప్రమాదం ఏర్పడుతున్నది. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల ఆర్థిక స్థితిగతులను, వారి విద్యా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా విచ్చలవిడిగా ఫీజులు పెంచడం విశ్వవిద్యాలయాల అధికారు లకు ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పరిశోధక విద్యార్థుల నాణ్యమైన పరిశోధనల కోసం రాష్ట్రస్థాయి ఫెలోషిప్ లను ఏర్పాటు చేసి నెలకు రూ.30 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కేయూ నాయకులు నరేష్, ప్రవీణ్, బిఎస్ఎఫ్ నాయకులు అరిస్టాటిల్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# సంబరంగా స్నాతకోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త- మందమర్రి:





పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో యూకెజి, 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్నాతకోత్సవం కార్యక్రమం సోమవారం పాఠశాలల్లో ఎంతో సంబరంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ మాట్లాడుతూ, నర్సరీ నుంచి యూకేజి వరకు విద్యను పూర్తిచేసుకుని 1వ తరగతిలోనికి, అదేవిధంగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుకొని 6వ తరగతిలోకి వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులను చిన్నతనంలోనే ప్రోత్సహించడం కొరకు విద్యార్థులకు పట్టాలను బహుకరించి, పిల్లలకు ఇంకా చదువుపై ఆసక్తి చూపేందుకు పాఠశాలలో స్నాతకోత్సవం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి వచ్చి, స్నాతకోత్సవాన్ని విజయవంతం చేయడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు పై తరగతుల పై ఆసక్తి పెంచడానికి, వారిలోని ప్రతిభా పాటవాలను గుర్తించి, వారికి ప్రోత్సాహం అందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. స్నాతకోత్సవ వస్త్రధారణలో చిన్నారి విద్యార్థులను చూసిన వారి తల్లిదండ్రులు ఎంతగానో ఆనందించారన్నారు. ఈసందర్భంగా స్నాతకోత్సవం నిర్వహించుకున్న విద్యార్థులందరికీ శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య,డిజియం ఎం రాజు, ఏజడ్ఏసి కోటేశ్వర్ రావు లు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎర్ర సంపత్,సి బ్యాచ్ ఇంచార్జ్ రవి,ప్రైమరీ ఇంచార్జ్ నూకల సునీత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని ప్రజలకు త్రాగునీటికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం ఆయన మండలంలోని ఆదిల్ పేట్, చిర్రకుంట, మామిడిగట్టు గ్రామ పంచాయతీ లను సందర్శించి, ఆయా పంచాయతీలలో నీటి సరఫరా, నీటి ఎద్దడి నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ పంచాయతీలలో గల బోర్ వెల్స్ ల పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, మిషన్ భగీరథలో ఏమైనా సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయంగా అగ్రికల్చర్ బోర్ వేల్స్ ని వాడుకోవాలని, అదేవిధంగా పైప్ లైన్ లీకేజీ లను ఎప్పటికప్పుడు సరి చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు



తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలి

**జడ్పీ సీఈవో అప్పారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె ఎండలు మండుతున్న వేల గ్రామాలలో త్రాగు నీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈవో అప్పారావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నామవరం రాఘవ పురం గ్రామాలలో ఇటీవల ఉపాధహామి పథకం అమలు భాగంగా త్రాగు నీటి సమస్య ను నివారణ చర్యలలో బాగంగా బోర్లు వేయడం తో బోర్లు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాలేరు రిజర్వరు లోకి త్రాగునీటి కోసం నీటిని విడుదల చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ నీటి వృథాను అరికట్టి సక్రమంగా నీటిని వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో యంపిడిఓ హరి సింగ్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారులు యం పి డి ఓ హరీసింగ్, ఏపిఓ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్ట పోకుండా కాంటాలు వేయాలి : డిఆర్డిఏ పిడి మధుసూధన్ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె రైతులు వేసిన పంటకు గిట్టు బాటు ధరలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారానే వస్తాయని డిఆర్డిఏ పిడి మధుసూధన్ రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని ఐ కే పి కొనుగోలు కేంద్రం సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో రైతులు పంటలు వేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని కోరుకుంటున్న రైతును తప్పుడు తుకాలతో మోసగించి నష్ట పర్చవద్దని కోరారు. జాగ్రత్తలు పాటించి ప్రతి రైతుకూ తుకాలు వేసి సమయం లో దగ్గరుండి కాంటాలు వేయాలని తెలిపారు . ప్రతి రైతు కు ప్రభుత్వం ఇచ్చే ధరలు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఇఓ శిరీష, యం పి డి ఓ హారిసింగ్ తహశీల్దార్ సంఘ మిత్ర ఏ పి యం వెంకయ్య సంగ బంధం సభ్యులు పిచ్చమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తేనీటి విందులో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్ నివాస గృహంలో రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తేనీటి విందులో పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగరంలోని విపుల్ గౌడ్ నివాస గృహానికి వెళ్లి అక్కడ తేనీటి విందులో పాల్గొన్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యులతో కలిసి కొంతసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రామర్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

# నసురుల్లాబాద్‌లో బారాస పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సన్నాహంలో భాగంగా బాన్సువాడ శాసనసభ నియోజకవర్గం లోని బీర్కూరు నస్రుల్లాబాద్ మండలాల బారాస పార్టీ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం.మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నస్రుల్లాబాద్ మండలం బొమ్మన్ దేవ్ పల్లి చౌరస్తాలోని వెంకటసాయి స్కూల్‌లో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు డి. అంజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు భాగస్వాములవారు. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ..అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ ఇంతవరకు హామీలు అమలు కాలేదు. రైతుబంధు ఎకరాకు రూ. 15,000, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు.అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు





నెలకు రూ.4000 ఇస్తామన్నారు. కళ్యాణలక్ష్మీ పథకంలో తులం బంగారం ఇస్తామన్నారు. 24 గంటల కరంటు ఇస్తామన్నారు. ఇందులో ఏది కూడా అమలు చేయడం లేదు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తే చాలు. మనం మోసం పోయామనే విషయాన్ని ప్రజలకు వివరించండి. పక్క నియోజకవర్గంలో నాయకుడు సరిగ్గా పని చేయకపోతే వాళ్ళు అక్కడ తంతే ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నాడు. బాన్సువాడ నియోజకవర్గంలో నా వెంట సుశిక్షితులైన, సమర్థవంతులైన నాయకులు, కార్యకర్తలు మొదటినుంచి ఉన్నారు. దొంగలు, స్వార్ధపరులు పోయినారు. మద్యలో వచ్చిన వారు వెళ్ళిపో యారు. చెత్త పోయింది, గట్టి మిగిలింది. నా రాజకీయ జీవితంలో మొదటి నుండి నాతోటి ఉన్నవారు ఇప్పుడు కూడా నాతోనే ఉన్నారు.భవిష్యత్తులో కూడా కార్యకర్తలను, స్వంత మనుషలను, అభిమానులను కాపాడుకుంటూ అండగా ఉండడానికి నా కుమారుడు పోచారం భాస్కర్ రెడ్డి ని బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జిగా నియమించాను. మీకు అన్ని విధాలుగా అండదండలుగా ఉంటాడు. నమ్ముకున్న వాళ్ళకు అండగా ఉండాలి, పేదలకు సేవ చేయాలి, నాకంటే దీటుగా పనిచేయాలనే ఉద్యేశంతో భాస్కర్ రెడ్డి ని నియమించాను. మనం తప్పనిసరిగా విజయం సాదిస్తాం. ఎన్నికల ప్రచారంలో నేను పాల్గొంటాను, ప్రతి గ్రామానికి వస్తాను. కొంతమంది స్వార్ధపరులైన శాసనసభ్యులు పార్టీ మారుతున్నారు.కష్టాలలో ఉన్న నాయకునికి అండగా ఉండి దైర్యం చెప్పాలి.త్వరలోనే బళ్ళు ఓడలు అవుతాయి, ఓడలు బళ్ళు అవుతాయి. కష్టకాలంలో కేసీఆర్ ను వదులుతామా ? మన మందరం కేసీఆర్కి అండగా ఉండాలి. ఉంటాం. అధికారంలో ఉన్నప్పుడు నా పక్కన ఉండి అన్ని అనుభవించిన కొంత మంది నాయకులు ఇప్పుడు పార్టీ మారారు.మనకు మళ్ళీ మంచి రోజులు వస్తాయి. నన్ను మోసం చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా జీవన్ రెడ్డి గెలుపు ఖాయం

**ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయి నుంచి కష్టపడి పని చేయాలి**

**తక్షణమే అన్ని ఎన్ ఎస్ యు ఐ కమిటీలను నియమించుకోవాలి**

**ఎన్ ఎస్ యు ఐ బాధ్యులు కేవలం నాలుగు గంటలు అంకితభావంతో పనిచేయాలి**

**ఎంపీ ఫలితాలలో మెజారిటీ సంఖ్య ఎన్ఎస్యుఐ దే గా చూపించాలి**

**ఫలితాల అనంతరం నాలుగు సంవత్సరాలు పాటు పార్టీలో ఇక అందలమే**

**ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న జీవన్ రెడ్డి కచ్చితంగా గెలిచి తీరుతారని ఎన్ ఎస్ వి ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఎన్ ఎస్ యు ఐ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతు కార్యక్రమాన్ని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బల్మురి వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మురి వెంకట్ మాట్లాడుతూ.. జీవన్ రెడ్డి గెలుపు కోసం ఎన్ ఎస్ బి ఐ బాధ్యులు గ్రామ గ్రామాలలో అంకితభావంతో పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. దీనికోసం ఈ నెల 18 వరకు గ్రామ, మండల కమిటీలు పూర్తి చేయాలని అన్నారు. ఎన్ ఎస్ యు ఐ అంటేనే క్రమ శిక్షణ కలిగిన, కష్టపడి పని చేసే విద్యార్థి సంఘం అని, ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ రానున్న కాలంలో మంచి నామినేటెడ్ పదవులు రానున్నారన్నారు. ప్రతి నియోజకవర్గంలో 20 వేల ఓటర్లను చేరుకోవాలని, ప్రతి మండల, గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని జిల్లా అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారికి హామీ ఇవ్వాలన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వారికి సపోర్ట్ గా నిలవాలని, విద్యార్థులు ఎలాంటి సమస్యలైన పరిష్కరించేందుకు కృషి చేస్తామని, మా నాయకులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఉన్నారని వారికి ధైర్యం, నమ్మకం కల్పించాలన్నారు. అయితే విజయం మన చేతుల్లో ఉన్నప్పటికీ ఒకరోజు 24 గంటలలో నాలుగు గంటలు పని చేయలని, ఈ పరిధిలో ఉన్న ఓటర్లను కలిసి వారి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అవగాహన కల్పించాలన్నారు. కష్టపడి పని చేసిన వారికి లోకల్ బాడీ లో రానున్న ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి లే కాకుండా కార్పొరేషన్లలో డైరెక్టర్లుగా నియమించే అవకాశం ఇవ్వనున్నామని భరోసా కల్పిస్తూ ప్రోత్సహించారు. బాగా పని చేసిన వారికి నామినేట్ పోస్టులు ఇస్తామన్నారు. జీవన్ రెడ్డి గెలుపులో ఎన్ ఎస్ యు ఐ ముఖ్యపాత్ర ఉండాలని సూచించారు. లోకల్ లో ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్న అందుబాటులో ఉంటానని, నేను కార్యకర్త లాగా పని చేస్తా, నాతో పాటు మీరు కష్టపడి పని చేయాలని అన్నారు. ఇప్పుడు పని చేస్తే ఐదు సంవత్సరాలు రంది లేకుండా ఉండొచ్చని అన్నారు. గ్రామ మండల స్థాయిలో అన్ని కమిటీలను ఈనెల 18 లోపు పూర్తి చేయాలన్నారు. ఇదిలా ఉండగా పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా క్రమశిక్షణ పాటించకుండా వ్యవహరించే వారిని వెంటనే తొలగించాలని సంబంధిత అధ్యక్షులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఎన్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వేణురాజ్, నరాల రత్నాకర్, విపుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
09-04-2024



## ఎంపీ గా గెలిస్తే పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఎన్నికల దర్పల్లి మండల కార్యకర్తల సమావేశంలో బాజిరెడ్డి గోవర్ధన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




దశాబ్దాలుగా ఎమ్మెల్యే పదవిలో ఉంటూ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ఎంపీ గా గెలిపిస్తే జిల్లాను, పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సోమవారం లోక్ సభ ఎన్నికల సన్నాహక సభ ధర్పల్లి మండల కేంద్రంలో న్యూ గురడి రెడ్డి సంఘంలో ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు లోక్ సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు టపాకాయలు పేల్చి పూల దండలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. పసుపు బోర్డు తెస్తానని చెప్పిన ఎంపీ అరవింద్ జిల్లాలో ఇప్పటివరకు పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేశారని నిజామాబాద్ ప్రజలకు తెలిపాలని, గత ఐదేళ్లుగా కాలయాపన చేస్తూ ప్రజలను నమ్మబలికారని, ఇలాంటి వారికి మళ్ళీ ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఆరు గ్యారంటీలు సరిగ్గా నెరవేర్చలేదని, జీవన్ రెడ్డిని గెలిపించి ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన అన్నారు. నిజామాబాద్ రూరల్ ప్రజలకు తను ఎంతో అభివృద్ధి చేశానని, తన అభివృద్ధి చూసి బీఆర్ఎస్ అభ్యర్థిగా తనకు ఓటు వేయాలని కోరుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో జిల్లా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజి గౌడ్, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, స్థానిక ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజ్ పాల్, సొసైటీ చైర్మన్లు, మల్లికార్జున్, రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నల్ల హన్మంత్ రెడ్డి, గోపాల్ నాయక్, ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, బెల్దరి గోపి, ఎస్పీ లింగం, చెలిమేల రంజిత్, శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగినిపై జులుం

**బూట్లు కడగాలని అధికారి ఆదేశం**

**బదిలీ భయంతో నిర్వహించిన ఉద్యోగిని**

**ఆలస్యంగా వెలుగులోకి...**

**ఏరియా వ్యాప్తంగా చర్చాంశనీయం**

**మహిళ కమిటీలు ఏర్పాటు అయ్యేనా..?**

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

సింగరేణి సంస్థ ఏరియాలో తన తోపాటు కార్యాలయంలో పనిచేసే మహిళ ఉద్యోగిని అని చూడకుండా అధికారి తన బూట్లను కడగాలని చెప్పడం ఏరియా వ్యాప్తంగా చర్చనీయ మైంది. వివరాల్లోకి వెళితే, ఏరియాలోని కేకే 5గనిలో గని కార్యాలయ సూపరింటెండెంట్గా విధులు నిర్వహిస్తున్న క్లరికల్ ఉద్యోగి అదే కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న మహిళ ఉద్యోగిని శనివారం తాను బూట్లు కడిగి ఇవ్వాలని చెప్పగా, చెప్పిన పనులు చేయకపోతే ఎక్కడ బదిలీ చేస్తారనే భయంతో సదరు మహిళా ఉద్యోగిని, మారు మాట్లాడకుండా అధికారి బూట్లను కడిగి ఇచ్చింది.అనంతరం తీవ్ర భావోద్వేగానికి లోనైన సదరు మహిళా ఉద్యోగిని ఇదే విషయాన్ని గని మేనేజర్,గని రక్షణ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా, అధికారులు విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఈ విషయం కాస్తా ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి రావడంతో సింగరేణి వ్యాప్తంగా చర్చాంశనీయమైంది. సంఘటన జరిగిన రోజు కాకుండా మరుసటి రోజు విషయం వెలుగులోకి రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆధిపత్య పోరులో భాగంగానే ఇటువంటి దురదృష్టకరమైన సంఘటన ఆలస్యంగా బయటికి వచ్చిందనే అనుమానం కార్మిక వర్గం వ్యక్తం చేస్తుంది. ఈ విషయమై గని అధికారులను వివరణ కోరగా, సదురు మహిళా ఉద్యోగిని రాతపూర్వకంగా ఫిర్యాదు చేయలేదని, కానీ జరిగిన దురదృష్టకరమైన సంఘటన తమ దృష్టికి వచ్చిందని,మహిళ ఉద్యోగినికి న్యాయం చేస్తామని తెలిపారు.

**మహిళ ఉద్యోగినిల గోడు పట్టేదేవరికీ**

సింగరేణి యాజమాన్యం నిర్వహించిన ఎక్స్ టర్నల్ ఉద్యోగాల భర్తీల తోపాటు కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళా ఉద్యోగుల సంఖ్య ఈ మధ్యకాలంలో ఎక్కువైందని చెప్పవచ్చును. కానీ నూతనంగా ఉద్యోగంలో చేరే మహిళా కార్మికులకు సింగరేణిలో సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి. మహిళా ఉద్యోగులకు కనీస వసతులు(వాష్ రూంలు, రెస్ట్ హాల్స్) కల్పించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా విఫల మైందని చెప్పవచ్చును. వృత్తిపరంగా సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు తమ సమస్యలు చెప్పుకోవడానికి సరైన చోటు లేకపోవడం శోచనీయం. ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అని చెప్పే సింగరేణి యాజమాన్యం మహిళా ఉద్యోగుల




పట్ల కొంత వివక్ష చూపుతుందని చెప్పవచ్చును. గతంలో సిం గరేణిలో పనిచేస్తున్న మహిళలపై లైంగిక వేధింపులు అధికమై నప్పుడు సింగరేణి యాజమాన్యం ఏరియాల వారిగా లైంగిక వేధింపుల నివారణ కమిటీని ఏర్పాటు చేసింది. అదేవిధంగా మన ఏరియాలో సైతం కమిటీ ఏర్పాటు చేసిన ఏరియాలో పనిచేసే చాలా మంది మహిళలకు అటువంటి ఒక కమిటీ ఒకటి ఉందనే తెలియకపోవడం గమనార్హం. సింగరేణి అధికారిక కార్యక్రమా లలో సైతం అధికారులు ఎక్కడ ఈ ప్రస్తావన తీసుకురాలేదు. లైంగిక వేధింపుల నివారణ కమిటీనే కాక మహిళ ఉద్యోగినిలు స్వేచ్ఛగా తమ సమస్యలను, విధుల్లో తమ కలుగుతున్న ఇబ్బందులను తెలిపేందుకు సింగరేణి వ్యాప్తంగా, అదేవిధంగా ఏరియా వారిగా మహిళ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష కార్మిక సంఘాలు గతకొంత కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఆ మహిళా కమిటీలు లైంగిక వేధింపుల నివారణ కమిటీ మాదిరి కాకుండా పూర్తి స్థాయిలో పని చేస్తూ, సమావేశాలు నిర్వహిస్తూ, సింగరేణిలో గనుల స్థాయి నుంచి కార్పొరేట్ స్థాయి వరకు నిర్వహించూ నిర్ణయాత్మక సమావేశాలలో పాల్గొని, మహిళల సమస్యలపై చర్చించే విధంగా ఉండాలని పలువురు కార్మిక నేతలు కోరుకుం టున్నారు. అదేవిధంగా సింగరేణిలో గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సైతం మహిళలకు గనుల స్థాయి నుండి కార్పొరేట్ స్థాయి వరకు అన్ని కమిటీలలో మహిళ ఉద్యోగులకు స్థానం కల్పించి, వారి సమస్యలపై వారే మాట్లాడే స్వేచ్ఛను కలిగిస్తే సౌలభ్యంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**టిబిజికెఎస్ బాటలోనే ఏఐటీయూసీ**

సింగరేణిలో గత గుర్తింపు కార్మిక సంఘమైన టిబిజికెఎస్ బాటలోనే ప్రస్తుతం గుర్తింపు సంఘంగా గెలుపొందిన ఏఐటీయూసీ కార్మిక సంఘం సైతం పయనిస్తుందని ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. గతంలో టిబిజికెఎస్ నాయకులు కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా, వారిని బదిలీల పేరుతో భయభ్రాంతులకు గురిచేసి, అందిన కాడికి దండుకున్నారే ఆరోపణలు ఉండగా, అదే బాటలో ఏఐటీయూసీ పయనిస్తూ, ఏరియాలో కార్మికులను బదిలీలు చేస్తామని, భయభ్రాంతులకు గురిచేస్తూ, వసూళ్లకు పాల్పడుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఏరియాలోని కేకే ఓసీపీలో మహిళ కార్మికురాలికి పనుల కేటాయింపు పై ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్ యూనియన్ల మధ్య జరిగిన గొడవే మరవక ముందే మరలా కేకే 5 మహిళా కార్మికులపై వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తుడం, అదేవిధంగా ఏరియాలోని గనులు, విభాగాలలో ఉద్యోగులను బదిలీ చేస్తామని, బదిలీ నిలిపేందుకు తమకు ఎంతో కొంత ఇవ్వాలని గెలిచిన సంఘాల నేతలు కోరుతున్నట్లు గుసగుసలు వినిపిం చడంతో టిబిజికెఎస్ బాటలోనే ఏఐటియుసి పయని స్తుందనే వాదనలకు బలం చేకూరుతుంది.



**మహిళ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

సింగరేణి యాజమాన్యం, గెలిచిన సంఘాలు సింగరేణిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సింగరేణి వ్యాప్తంగా మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, వారి ఇబ్బందులను స్వేచ్ఛగా చెప్పుకునే విధంగా కమిటీలు ఏర్పాటు చేసి, మహిళా ఉద్యోగులకు భరోసా కల్పించాల్సిన ఆవశ్యకత కలదు. అదేవిధంగా గెలిచిన కార్మిక సంఘాలు సైతం తమ అన్ని నిర్ణయాత్మక కమిటీలలో మహిళలకు స్థానం కల్పించి, వారి సమస్యలపై వారే చర్చించే అవకాశం వారికే కల్పించే విధంగా కృషి చేయాలి. ఈ విషయంలో గత గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతో పాటు ప్రస్తుతం గెలిచిన సంఘాల వైఫల్యం చెందాయని చెప్పవచ్చును. సింగరేణిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు భద్రత, భరోసా కల్పించాల్సిన అవశ్యకత సింగరేణికి ఉందని, ఆ విధంగా సింగరేణి యాజమాన్యం చర్యలు చేపట్టాలని పలు కార్మిక సంఘాల డిమాండ్ చేస్తున్నాయి.

# నామినేషన్ల దాఖలుకు నిర్దేశిత నిబంధనలు పాటించాలి

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి**

**18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం**

**సెలవు రోజులు మినహా ఈనెల 25 వరకు**

**ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ**

**ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు వేయవచ్చు**

**నామినేషన్ వేసేందుకు అభ్యర్థితో మరో నలుగురికి మాత్రమే అనుమతి**

**జనరల్ అభ్యర్థికి రూ. 25వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థికి రూ.12,500లు సెక్యూరిటీ డిపాజిట్**

**చాలానా లేదా నగదు రూపంలో మాత్రమే చెల్లించాలి, చెక్కులు అంగీకరించబడవు**

**పార్టీ కండువాలు, టోపీలు ధరించి వస్తే ఆర్వో కార్యాలయం లోకి అనుమతి ఉండదు**

**ఇతర పార్లమెంట్ సెగ్మెంట్ అభ్యర్థులు తప్పనిసరిగా ఈఆర్వో ధ్రువీకరణ పత్రం సమర్పించాలి**

**పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంక్ అకౌంట్ను తీయాలి**

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, అవలంభించాల్సిన విధానాల గురించి కలెక్టర్ క్షుణ్ణంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. నామినేషన్ ఫారం -2ఏ ను రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి ఉచితంగా పొందవచ్చని సూచించారు. ఈ నెల 18 నుంచి నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, సమీకృత జిల్లా కార్యాలయంలోని తన





(కలెక్టర్) ఛాంబర్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల సమయంలో నామినేషన్లను అందించాల్సి ఉంటుందని తెలిపారు. సెలవు రోజు ఆదివారం మినహాయించి, మిగితా అన్ని పని దినాలను కలుపుకుని తుది గడువు అయిన ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని అన్నారు. నిర్ణీత గడువు, నిర్ణీత సమయంలోపు రిటర్నింగ్ అధికారి ఛాంబర్ వద్దకు చేరుకున్న వారి నామినేషన్ ఫారాలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని, అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తారని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థులు రూ. 25 వేలు, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన వారైతే రూ. 12500 లను సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో జమ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ మొత్తాన్ని నగదు రూపేణా, లేదా చలానా రూపంలో చెల్లించవచ్చని, చెక్కులు అంగీకరించబడవని సూచించారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులకు వారు పోటీ చేసే నియోజకవర్గంలోని ఎవరైనా ఒక ఓటరు నామినేషన్ ను ప్రతిపాదిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. అదే రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే వారికి, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ఓటర్లు నామినేషన్ ను ప్రతిపాదించాల్సి ఉంటుందని సూచించారు. నామినేషన్ సమర్పించేందుకు వచ్చే వారు పార్టీ కండువాలు, టోపీలు ధరిస్తే ఆర్.ఓ కార్యాలయం లోనికి అనుమతించబడరని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఇటీవలి కాలంలో మూడు నెలల లోపు దిగిన ఒకటి పాస్పోర్ట్ సైజు ఫోటో అఫిడవిట్ పై అతికించాలని, నామినేషన్ పత్రంపై స్టాంప్ సైజు ఫోటో అతికించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వేరే పార్లమెంటు సెగ్మెంట్ కు చెందినవారైన పక్షంలో తప్పనిసరిగా వారి అసెంబ్లీ సెగ్మెంట్ ఈ.ఆర్.ఓ నుంచి ఓటరు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. రిజిస్టర్డ్, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ ఫారంలోని పార్ట్-3 లో 'సి' కాలం ఎదురుగా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తులలో ఏవైనా మూడు గుర్తులను ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేస్తూ వివరాలు పొందుపర్చాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలని, దీని ద్వారానే ఎన్నికల వ్యయానికి సంబంధించిన లావాదేవీలు నిర్వహిస్తూ పక్కాగా రికార్డులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు గరిష్టంగా రూ. 95 లక్షల వరకు ఎన్నికలలో ఖర్చు చేయవచ్చని, సంబంధిత బ్యాంకు అకౌంట్ లావాదేవీల ఆధారంగానే అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. బ్యాంకు అకౌంట్ తెరిచే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తేవాలని సూచించారు. అభ్యర్థులు తమపై ఏవైనా క్రిమినల్ కేసులు ఉంటే నామినేషన్ పత్రంలోని పార్ట్-ఏ లో వాటి వివరాలను తప్పనిసరిగా పొందుపర్చాలన్నారు. నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థి, లేదా ప్రతిపాదించిన వారే స్వయంగా హాజరై నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఆర్.ఓ సమక్షంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ చేయాల్సి ఉంటుందని తెలిపారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో ఎవరైనా అభ్యర్థులు ప్రభుత్వ క్వార్టర్లలో ఉన్నట్లయితే, నీటి బిల్లులు, కరెంటు బిల్లులు వంటివి బకాయిలు లేవని నో డ్యూ సర్టిఫికెట్ జతపర్చాలని సూచించారు. నామినేషన్ సమర్పించే ముందు అన్ని అంశాలను క్షుణ్ణంగా చూసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థులకు సహాయపడేందుకు ఆర్.ఓ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. దాఖలైన నామినేషన్లను ఈ నెల 26న పరిశీలించడం (స్క్రుటినీ) జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు 29వ తేదీ చివరి గడువు అని స్పష్టం చేశారు.

**అనుమతి కోసం ముందస్తు దరఖాస్తు చేసుకోవాలి..**

కాగా, ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తుగానే దరఖాస్తులు చేసుకుని అనుమతి పొందాలని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు వంటివి ముద్రించే విషయంలో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 127 - ఏ సూచనలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రచార ప్రకటనలు, ప్రచార అంశాలు, ఎల్.ఈ.డీ డిస్ ప్లే కంటెంట్ తదితర వాటికి ఎంసిఎంసి ద్వారా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అలాగే, అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, వాహనాల కోసం సంబంధిత సహాయ రిటర్నింగ్ అధికారుల (ఏ.ఆర్.ఓ) నుంచి అనుమతి తీసుకోవాలని, పార్లమెంటు నియోజకవర్గం పరిధి మొత్తంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాలు, ఎల్.ఈ.డీ వాహనాలు, ఛాపర్, హెలిప్యాడ్, హెలికాప్టర్ వంటి వాటి అనుమతులను ఆర్.ఓ కార్యాలయం నుంచి పొందాలని సూచించారు. కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిసిడిఓ పదవి కాలం పొడిగింపు ప్రతిపాదనపై ఉపాధ్యాయ సంఘాల విమర్శ

**సెక్టోరియల్ ఆఫీసర్-5 జెండర్ ఈక్విటీ అధికారిణి వనిత పదవి కాలం పొడిగింపు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి**

**అక్రమాలకు పాల్పడి సస్పెండ్ అయినా వెసులుబాటు ఎందుకు..?**

**టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్, డిటిఎఫ్, ఎస్సీ ఎస్టీ యూఎస్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

సెక్టోరల్ అధికారి-5 (జెండర్ ఈక్విటీ) గా పనిచేస్తున్న వనితను మరో సంవత్సరం కొనసాగించే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాష్ట్ర సర్వ శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ హైదరాబాద్ కు పంపిన టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్, డిటిఎఫ్, ఎస్సి ఎస్టి యూఎస్ ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న సెక్టోరియల్ ఆఫీసర్ - 5 అధికారి ప్రతిపాదనలు ఉపసంహరించుకొని ఆమె స్థానంలో మరొకరిని నియామక చేయాలని ఉపాధ్యాయ సంఘాల పక్షాన సర్వ శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ హైదరాబాద్ లేఖ ద్వారా డిమాండ్ చేసినట్లు టీఎస్ యుటిఎఫ్ నుంచి సత్యానంద్, రమేష్, టిపిటిఎఫ్ నుంచి సత్యనారాయణ, డిటిఎఫ్ నుంచి బాలయ్య, శాంతన్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నుంచి జి. సుదాం తెలిపారు. ప్రస్తుతం అధికారిగా కొనసాగుతున్న వనిత గతంలో కంజర ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ గా పనిచేసిన కాలంలో మధ్యాహ్న భోజన విషయంలో అవినీతికి పాల్పడి సస్పెండ్ అయ్యారని, అంతకుముందు పనిచేసిన నాగేపూర్ పాఠశాలలో కూడా సెలవుల మంజూరి విషయంలో అక్రమాలకు పాల్పడ్డట్టుగా ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. పై ఆరోపణలను పట్టించుకోకుండా జెండర్ ఈక్విటీ అధికారిగా పూర్తి కాలం మూడు సంవత్సరాలు పనిచేసిన వనిత ఫారిన్ సర్వీసును నిలుపుదల చేస్తూ ఖాళీగా ఉన్న ఉన్నత పాఠశాలకు హెడ్మాస్టర్ గా పంపవలసి ఉందన్నారు. సెక్టోరియల్ అధికారి-5 గా పనిచేసిన కాలంలో ఆమె పనితీరుపై అవినీతికి సంబంధించి వార్త పత్రికల్లో పలు కథనాలు ప్రచురితమయ్యాయని వివరించారు. అయినప్పటికీ ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోకుండా జిల్లా విద్యాశాఖ అధికారి సదరు అధికారిని మరో సంవత్సరం పొడిగించాలని ఇటీవల రాష్ట్ర సర్వ శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ కు ప్రతిపాదనల లేఖ రాయడం పట్ల ఉపాధ్యాయ సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏకపక్షంగా పొడిగింపు కోరుతూ పంపిన లేఖను ఉపసంహరించుకోవాలని, సదరు అధికారినిపై గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బాల్య వివాహంపై బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో 15 సంవత్సరాల బాలికకు బాల్య వివాహం నిర్వహిస్తు న్నారన్న సమాచారం మేరకు ఐసీడీఎస్ అధికారులు అప్రమత్తమై గ్రామానికి చేరుకొని బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనారిటీ తీరని యువతీయువకుల వివాహాల వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని వారు తెలిపారు. ఎడపల్లి మండల కేంద్రంలో ఈనెలలో మైనారిటీ తీరని బాలికకు వివాహం నిర్వహిస్తున్నారన్న సమాచారం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు అందడంతో బాలల సంరక్షణ అధికారులు, ఐసీడీఎస్ అధికారులు సోమవారం గ్రామానికి చేరుకొని బాలిక కుటుంబీకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.బాలికకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.... మైనారిటీ తీరకుండా చేసే వివాహాల వల్ల బాలికలకు ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తుతాయని తల్లిదండ్రులకు వివరించారు.అలాగే మానసికంగా పిల్లలు ఎదిగిన తరువాతనే వివాహాలు జరపాలని సూచించారు. కౌన్సిలింగ్ అనంతరం బాలిక తల్లిదండ్రులతో మైనారిటీ తీరిన అనంతరం వివాహం జరిపిస్తామని ఒప్పంద పత్రాన్ని వ్రాయించుకొన్నారు. ఒకవేళ తమ సూచనలు పాటించకుండా వివాహం జరిపిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించిన వారిలో ఐసిపిఎస్ అధికారులు, పోలీస్, రెవెన్యూ,పంచాయతీ సెక్రెటరి, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్, ఐకెపి అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
09-04-2024


# ప్రతి జీవితం పచ్చని వసంతం కావాలి

**ప్రముఖ కవి పంచ రెడ్డి లక్ష్మణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రతి జీవితం పచ్చని వసంతంలా వర్ధిల్లాలని, కవులు కళాకారుల ఆకాంక్షలు ప్రతిఫలించాలని ప్రముఖ కవి పంచ రెడ్డి లక్ష్మణ్ అన్నారు. సోమవారం సాయంత్రం కేర్ డిగ్రీ కళాశాలలో హరిదా రచయితల సంఘం, తెలంగాణ రచయితల సంఘం, ఇందూరు యువత సాహిత్య సాంస్కృతిక స్వచ్ఛంద సేవ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉగాది కోకిలల ధూంధాం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాదిని మించిన విప్లవం లేదని, శిశిరాన్ని వసంతంగా మార్చి ఉగాది మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. పచ్చడి సేవించడం, కవి సమ్మేళనాలు ఉగాది సంప్రదాయాలని అవి నిరంతరం వర్ధిల్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ ఉగాది చైతన్యానికి సంకేతం అని, కవిత్వం చైతన్య వారతులని, కవులు, రచయితలు అనధికార శాసనకర్తలని గుర్తు చేశారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ సృష్టి ఆవిర్భవించిన రోజు ప్రతి ఏటా ఒక పండగలా జరుపుకోవడం భారతదేశంలో ఉన్న గొప్ప సంప్రదాయమని వివరించారు. ఇందురు యువత అధ్యక్షులు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ కవిత్వం సమాజంలో మానవత్వానికి దోహదం చేసే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. మొదటి నుంచి చివరి వరకు హృద్యంగా సాగిన ఈ కవి సమ్మేళనంలో తిరుమల శ్రీనివాస్ ఆర్య ( మళ్లీ అనుకూరిస్తా), మొగిలి స్వామి రాజ్ ( సంభాషణ), ఉష కోయల సత్యనారాయణ ( నేను క్రోధిని), కంకణాల రాజేశ్వర్ ( చేతి సంచినే వాడుదాం ), ఎనగందుల లింబాద్రి ( క్రోధి ), ఎన్. సాయిలు (ఉగాది), చెన్న శంకర్ (క్రోధి వచ్చెర ఉగాది, చౌడి పద్మావతి ( స్వాగతం ఉగాది లక్ష్మి), తాడూరి ప్రవీణ్ కుమార్ సమరమే, తంగుడిగె శ్రీనివాసరావు (ఉగాది కోకిల), డాక్టర్ ఎన్ పుండరీక్ గౌడ్ ( వీధి ఆవులు), ఎర్రటి మోహన్, పంచ రెడ్డి లక్ష్మణ " ఆశాదీపం సుదని కవి" , నరాల సుధాకర్ "పండగ శోభ", డాక్టర్ మద్దుకూరి సాయిబాబు "ఉగాది" , ప్రవీణ్ కుమార్, రేణుక, సుజాత, పద్మజారెడ్డి, రమావత్ కిరణ్, స్వర్ణ సమత, పురం శంకర్ దారం గంగాధర్ తదితరులు కవితలను వినిపించి అలరించారు. అనంతరం కవితా పఠనం చేసిన 40 మంది కవులు కవయిత్రులను ఉగాది పురస్కారాలతో ఘనంగా సన్మానించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులపై ఏమ్మార్సీలో సమీక్ష సమావేశం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీఓ గోపాలకృష్ణ అన్నారు. సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి రామారావులతో కలిసి పాఠశాలలను మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... మండలంలోని 24 ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి సెలవులు ముగిసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోగా ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, సదరు హెడ్మాస్టర్లు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలలో తరగతి గదులు, విద్యుదీకరణ పనులు, మూత్రశాలల మరమ్మత్తులు, మూత్రశాలలకు నీటి సరఫరా సౌకర్యం కల్పించి వినియోగంలోకి తీసుకురావడం, త్రాగునీటి సౌకర్యం, తరగతి గదులలో మరమ్మత్తులు, పైకప్పు,గోడలు, తలుపులు, కిటికీలు ఇతరత్రా మరమ్మత్తు పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. బాలికల కొరకు ప్రత్యేకంగా మూత్రశాలల నిర్మాణం పనులు చేపట్టాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు, గ్రామ సమాఖ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పనులు చేపట్టి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని, పాఠశాలల్లో జరిగే పనులు నాణ్యతతో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలో మండల స్థాయి అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, మండలంలోని గ్రామ సమాఖ్య సభ్యులు ఈపనులపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం పెంచే విధంగా కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల హెడ్మాస్టర్ లు ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, గ్రామసమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే ధన్పాల్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, కార్యవర్గాన్ని అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మీకు సహకరిస్తానని తెలియజేశారు. ఇందులో ప్రధాన కార్యదర్శి వసంతరావు, కోశాధికారి దీపక్, స్పోర్ట్స్ సెక్రెటరీ అయ్యో, లైబ్రరీ సెక్రెటరీ పిల్లి శ్రీకాంత్, ఈసీ సభ్యులు పి. వెంకటేష్, మాణిక్ రాజ్ తదితరులను సన్మానించారు.

## తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు సాగర్ నాయక్, నాయకులు మహేష్, రాజేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

వేసవిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి పురవస్తు శాఖ డైరెక్టర్ భారతి కోహ్లీ కేరి తెలిపారు ఈరోజు అనగా సోమవారం జిల్లాలోని కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ సందర్శించారు సందర్శిస్తున్న సమయంలో వీరి వెంట మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఇతర జిల్లా అధికారులు ఉన్నారు. ప్రజలకు ఎటువంటి త్రాగునీటి సమస్యలు ఏర్పడిన పరిష్కారం పై దృష్టి సారిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే గణేష్ బీగాల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**పాల్గొన్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో నగరంలోని డ్రైవర్స్ కాలనీ, ధర్మపురి హిల్స్ లో గల కేకే గార్డెన్స్ లో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అందించామన్నారు. మసీదులకు అనేక నిధులు ఇచ్చి మత పెద్దలకు జీతాలు ఇచ్చామన్నారు. మోడీ, రేవంత్ ఇద్దరు ఒకటేనని, త్వరలోనే వారి నిజస్వరూపం బయటపడుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీగా అన్ని కుల మతాలను కలుపుకొని పోతుందన్నారు. మైనార్టీ ఆడబిడ్డలకు షాదీ ముబారక్ పేరుతో రూ.లక్ష 116 రూపాయలు ఇచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్నిదేనని గుర్తు చేశారు. ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గట్టిమనిషి అని, కొట్లాడే దమ్మున్న మనిషి ఢిల్లీలో కొట్లాడేందుకు బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు అన్నారు. ఈసారి గెలిచేది బిఆర్ఎస్ పార్టీఏ నని, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీర్ మాజాజ్ అలీ, అలీం, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, ఫయాజ్, నవీద్ ఇక్బాల్, ఇమ్రాన్ షహజాద్, ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సుదాం రవి చందర్, మతీన్, అమర్, రఫీఖ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## డివిజి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ కి చెందిన బ్లాక్ నెంబర్ 04 లో నివసించే పి.సాయి నాథ్ (26) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సిహేచ్ భాస్కర్, జానీ, ఫారూఖ్, ఖలీమ్, దుర్గేష్, యాదగిరి, తదితరులు ఉన్నారు.

## నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

**జిల్లా ప్రత్యేక అధికారి శరత్**

**నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు : కలెక్టర్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రస్తుత వేసవిలో ఎండల తీవ్రత అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి శరత్ సూచించారు. సోమవారం ఆయన సెల్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో నీటి సరఫరా పర్యవేక్షణ తీరుపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ఇతర సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఒక్కో నివాస ప్రాంతం వారీగా నీటి సరఫరా తీరును అనునిత్యం పరిశీలించాలని అన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారి శరత్ ఆదేశించారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగు నీటి ఎద్దడి నెలకొనకుండా అప్రమత్తతతో కూడిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడ కూడా అలసత్వానికి తావులేకుండా అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇంట్రా విలేజ్, పైప్ లైన్, వాటర్ పంపింగ్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఎక్కడికైనా పైప్ లైన్ లీకేజీలు ఏర్పడిన వెంటనే వాటిని సరి చేయాలని, చేతి పంపులు, బోరు బావుల మరమ్మతులను వెంటదివెంట జరిపించాలన్నారు. అవసరమైన చోట వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నీటి ఎద్దడి నివారణ చర్యలలో చివరి ప్రయత్నంగా మాత్రమే అద్దె ట్యాంకర్లను వినియోగించాలని సూచించారు. పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నీటి ఎద్దడి నెలకొనకుండా సమర్ధవంతంగా పని చేయాలని అధికారులకు హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైన జిల్లా అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సరఫరా తీరును పరిశీలించడం జరిగిందని, అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలను సైతం ఏర్పాటు చేశామని ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. 239 మంది పంప్ మెకానికులు, 77 మంది సహాయ మెకానికులు మరమ్మతులకు అందుబాటులో ఉన్నారని, వారి వివరాలను అన్ని మండలాల అధికారులకు అందించడం జరిగిందన్నారు. నీటి సరఫరా మెరుగుపర్చేందుకు ఉద్దేశించిన పెండింగ్ లో ఉండిన 178 పనులలో వారం వ్యవధిలోనే 36 పనులను పూర్తి చేయడం జరిగిందని, మరో పది రోజులలో మిగితా అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వివిధ కారణాల వల్ల నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన నివాస ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందిస్తున్నామని అన్నారు. స్థానికంగా వనరులు అందుబాటులో లేని నాలుగు నివాస ప్రాంతాలకు నీటి సరఫరాకై వ్యవసాయ బోరుబావులను అద్దెకు తీసుకోవడం జరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరా సజావుగానే జరుగుతోందని, ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. సెల్ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా పై పరిశీలన

**శాశ్వత పరిష్కారాన్ని చూపాలన్న కాలనీవాసులు**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం




మండల పరిధిలోని అర్వపల్లి ఆవాస గ్రామమైన గోపాలపురం,సీతారాంపురం గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా పై మిషన్ భగీరథ తుంగతుర్తి డిఈ గుండురావు, క్వాలిటీ కంట్రోల్ ఈఈ యాదయ్య సందర్శించి కాలనీవాసులను మిషన్ భగీరథ నీరు సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అధికారులకు ఎన్నో సంవత్సరాల నుండి మిషన్ భగీరథ నీరు రావడంతో నీటి సమస్య తీరిందని నేడు మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాకపోతే తమకు ఇబ్బందులు ఏర్పడతాయని నేటి సమస్యను తీర్చాలని గోపాలపురం కాలనీవాసులు అధికారులకు తెలియజేశారు.ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది నీటి సరఫరాపై,బ్లీచింగ్ పౌడర్ చల్లడం, లీకేజీల సరి చేసే వివరాలను రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని అన్నారు.ఆయన వెంట ఏఈ మహేష్,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను కలిసిన మండల బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గారిని మర్యాద పూర్వకంగా సన్మానించడం జరిగింది కార్యక్రమంలో నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్ మునుగోడు యువ నాయకులు బైకనీ సైదులు తదితరులు పాల్గొన్నారు



# మెదక్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**మెదక్ జిల్లా సమాచార హక్కు వికాస సమితి**

**మెదక్ నియోజకవర్గ సభ్యుడు బైండ్ల లక్ష్మణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా సమాచార హక్కు వికాస సమితి నియోజకవర్గ సభ్యుడు బైండ్ల లక్ష్మణ్ శ్రీ క్రోధి నామ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న మెదక్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రోది నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో ఆయురా రోగ్యాలతో సిరి సంపదలతో ఉండాలని కోరుకున్నారు. ఉగాదిలో ఉ గ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందించారు.



**ఉగాది ఎందుకు జరుపుకుంటారు? ఉగాది పచ్చడి ప్రాముఖ్యత ఏంటి?**

ఉగాదిలో ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది. ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి పండుగ గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్విదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ నూతన సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు

## మల్లు రవి భారీ మెజారిటీతో గెలువాలని ప్రత్యేక పూజలు : తూము వినయ్ కుమార్

**భారీ మెజారిటీతో గెలిపించి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



నాగర్ కర్నూల్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న మల్లు రవి నీ భారీ మెజారిటీతో గెలవాలని గద్వాల్ లోని శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ, పరశురామ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్ పల్లి, మూసాపేట్ వాస్తవ్యులైన, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, జొన్నకుంట సంతోష్, పుప్పాల వివేక్, చేతన్, సందీప్, నిఖిల్, విజయ్, అవినాష్, బాబు టింకు పైల్వాన్, పవన్, శ్రీకాంత్ మార్ల, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నుంచి ఎంపీ గా పోటీ చేస్తున్న మల్లు రవి ని ఎంపీగా ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలని నాగర్ కర్నూల్ ప్రజలందరినీ కోరడం జరిగింది.

## ఫతేనగర్ డివిజన్ టీం8 సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నదానం

**ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ కి చెందిన టీం 8 సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఆ కార్యక్రమంలో భాగంగా ఫతెనగర్ వార్డ్ ఆఫీస్ కార్యాలయ ప్రాంగణం లో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అనంతరం భోజన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో రామయోగి గుప్త వీరేశం గుప్తా నాగేశ్వరరావు గుప్తా సత్యం గుప్తా వాసు గుప్తా, సత్యం గుప్తా నాగేశ్వరరావు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి ఆహ్వానం..

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు ఆహ్వాన పత్రిక అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - రామంపేట మెదక్



మెదక్ జిల్లా రామంపేట మండలం జాన్సీ లింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు గౌడ సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందించారు ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈనెల 19 నుండి 24 వరకు నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి హాజరుకావాలని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు మాట్లాడుతూ అనుకూలంగా స్పందించినట్టు తెలుస్తుంది.

## ఆటో బోల్తా.. 11 మందికి గాయాలు





టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా కౌడిపల్లి శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది మండల పరిధిలోని బోరుగడ్డ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలోనిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికల సన్నాహ సమావేశానికి ఆటోలో వెళుతున్నంగా ఆటో అదుపు తప్పి బోల్తా పడింది ఈ ఆటోలో ఉన్న 11 మందికి గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. స్థానికులు వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించిప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

## యువకుడి ప్రాణం తీసిన మొర్రి పండ్లు

టైమ్స్ ఆఫ్ వార్త - ఆవేలిఘన్పూర్ మెదక్



మెదక్ జిల్లా ఘనపూర్ మండలంలో బూరుగుపల్లి కి చెందిన భార్య కిషోర్ 20 మొర్రి పండ్ల కోసం విద్యుత్ ఘాతంతో మృతి చెందిన ఘటన హవేలీ గణపురం మండలం శాలిపేట శివారులో సోమవారం జరిగింది.మర్రి పండ్లు తెంపుతున్నంగా ప్రమాదవశాత్తు విద్యుత్ పెద్దలైను చెట్టుకు తగిలి అపస్ మారక స్థితిలోకి కింద పడిపోయాడు స్థానికుల సమాచారం మేరకు వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా మృతి చెందాడు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ కూడా తెలిపారు.

## ఇంటింటి ప్రచారంలో నిజాంపేట బిజెపి నాయకులు


టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా నిజాంపేట్ నిజాంపేట మండలంలో బిజెపి కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా నిజాంపేట మండల పరిధిలోని బస్సు రాజు పల్లి గ్రామంలో సోమవారం మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు.

## మెదక్ ఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ బి బాలస్వామి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ ప్రజావాణిలో ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించవలసిందిగా అడిషనల్ ఎస్పీ సంబంధిత అధికారులకు సూచించారు ఎక్కువ భూ వివాదం సమస్యలు ప్రజావాణిలో మొరపెట్టుకొని ప్రజలు వస్తున్నారని అటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు.

## మెదక్ డిగ్రీ కళాశాలలో వరల్డ్ హెల్త్ డే..

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వరల్డ్ హెల్త్ డే కు ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ రిట లాల్చంద్ పాల్గొన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు సరైన ఆహారం తీసుకోవాలి వ్యాయామం చేయాలని ఈరోజు మెదక్ డిగ్రీ కళాశాలలో వార్తలు హెల్త్ డే సందర్భంగా లీగల్ లిటరసీ క్యాంపు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు సరైన ఆహారం తీసుకోవాలి వ్యాయామం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ దుర్గా మాట్లాడుతూ వ్యాయామం యోగా చేయాలన్నారు ప్రతి ఒక్కరు వేసే కాలం కాబట్టి త్రాగునీరు ఎక్కువ తీసుకోవాలని సూచించారు.

## కూకట్‌పల్లి సీనియర్ నాయకులు పద్మారావుతో పట్నం మహేందర్ రెడ్డి భేటీ

**కాంగ్రెస్‌లోకి రావాల్సిందిగా సాధరంగా పద్మారావును ఆహ్వానించారు**

**సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేసిన పద్మారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మాజీ మంత్రి, ప్రస్తుత శాసనమండలి సభ్యులు, పట్నం మహేందర్ రెడ్డి సోమవారం ఉదయం సీనియర్ రాజకీయ నాయకులు గొట్టుముక్కుల పద్మారావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా పద్మారావును ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి గొట్టుముక్కుల పద్మారావు సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, భేటీలో భాగంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలు, జరుగుతున్న పరిణామాలపై సుధీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి , సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ , మేకల మైఖేల్ , మహిళా నాయకురాలు దుర్గారాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## అంగరంగ వైభవంగా శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి కల్యాణ మహెూత్సవం

**శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దీవెనలు ప్రజాలందరిపై ఉండాలి : వి.పూజిత జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



నల్లగండ్ల గ్రామం,గచ్చిబౌలి డివిజన్ శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఆలయ ధర్మకర్త,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్/హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ..కల్యాణం విశిష్టత తెలియచేస్తూ ఒగ్గు లో, పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు..కల్యాణంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారాల ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ,ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్ ,తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ ,నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,ప్రజలు,మహిళలు,భారిసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి పై కేస్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ పార్లమెంట్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. దీంతో సాధారణ ప్రజలతో పాటు ఎన్నికల్లో పోటీ చేసే నేతలు ఆచితూచి వ్యవహరించాల్సి ఉంటుంది. ఏ మాత్రం కోడ్ ఉల్లంఘన చర్యలకు పాల్పడినా.. పోలీసు కేసులు ఎదుర్కొక తప్పదు. తాజాగా.. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై పోలీసు కేసు నమోదైంది. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో నిబంధనలు ఉల్లంఘించారంటూ ఎన్నికల ఫ్లయింగ్ స్కాడ్ పోలీసులకు కంప్లైంట్ చేసింది. ఎన్నికల కోడ్‌కు వ్యతిరేకంగా వెంకట్రామిరెడ్డి ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిచ్చిన ఫిర్యాదు మేరకు వెంకట్రామిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఆదివారం అర్థరాత్రి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డి కొందరు ప్రభుత్వ ఉద్యోగులతో ఓ భవనంలో రహస్యంగా మీటింగ్ పెట్టారని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఆరోపించారు. వెంకట్రామిరెడ్డి ఉద్యోగులతో భేటీ అయిన భవనానికి తాళం వేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడి తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్కాడ్ అక్కడకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. వారిచ్చిన ఫిర్యాదు మేరకు వెంకట్రామిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## మెదక్ జిల్లాలో ఓటింగ్ శాతం లక్ష్యం 100%

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్**




టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లాలో సాధారణ ఎన్నికలో భాగంగా మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ఓటర్ చైతన్య రథాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు. నేను ఓటు వేస్తాను కచ్చితంగా.అనే నినాదంతో ప్రజలందరూ యువత ఓటింగ్ లో భాగ్యస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఓటర్ చైతన్య రథం జిల్లాలోవివిధ వాడలో కూడళ్ళు, మార్కెట్ యార్డులో, బస్టాండ్ లో జాతరలో,షాపింగ్ మాల్స్, కాలనీలో,తండాలలో వివిధ గ్రామాలలోపట్టణాలలో ఓటర్ అవగాహన కోసం ప్రచారం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు